# ఓహో మేఘమాలా!

షేక్ ఖసుద్దీన్



ఆఫీసులోకి అడుగు పెట్టానో లేదో కంగ్రాట్స్ అంటూ నా చుట్టూ మూగారు నా బ్యాచిలర్ కొలీగ్స్.

"ఏమిటి విషయం?" వారిని విష్ చేస్తూనే కుతూహలంగా అడిగాను.

"తంతే గారెల బుట్టలో పడ్డావ్ గురూ!" చేయిపట్టి ఊపేస్తూ అన్నాడు మూర్తి.

"కాదురా తంతే శృంగార సాగరంలో పడ్డాడు." కన్ను గీటుతూ అన్నాడు వాసు.

"అబ్బా! సస్పెన్స్‌తో విసిగించక విషయమేంటో చెప్పండి బాసూ!" చేతులు జోడించి అర్థించాను.

"మన బ్రాంచీని కంప్యూటరైజ్డ్ చేస్తున్నారు గదా! ఓ వారం రోజులు కంప్యూటర్ ట్రైనింగ్ కోసం మన కంపెనీ చెన్నైకి నిన్ను పంపిస్తోంది."

"ఓస్ అంతేనా. ఆ మాత్రం దానికే ఇంత బిల్డప్పా!" కొంచెం నీరసంగా అన్నాను.

"అంత తేలిగ్గా తీసిపారేయకు గురూ! ఆ ట్రైనింగ్‌కు నువ్వొక్కడివే వెళ్ళడం లేదు. నీతో పాటు మన ఆఫీస్ బ్యూటీ మేఘన కూడా వస్తోంది. కసక్కుమనే ఫిగరు, చాకులాంటి పవరు, మగవాళ్ళతో ఫ్రీగా మాట్లాడే బిహేవియరు. ఆమెతో కలసి ఓ వారం రోజులు ట్రైనింగంటే తల్చుకుంటుంటే నాకే ఏదేదో ఐపోతోంది." అరమోడ్పు కళ్ళతో అన్నాడు వాసు.

మేఘన నాతో వస్తోందనగానే ఎందుకో నా మనస్సు ఒకలాంటి సంతోషంతో జివ్వుమంది.

"అయినా లాభమేంటి గురూ! మేఘన మురిపించినా మనవాడిలో చలనం రాదు గదా! ఆ అదృష్టం మనకు దక్కినా బాగుండేది హనీమూన్‌లా ఎంజాయ్ చేసే వాళ్ళం. మన సంగతి తెలిసే ఆ గుంట నక్క మేనేజరుగాడు సేఫ్టీగా మనవాడిని మేఘనతో ట్రైనింగ్‌కు పంపిస్తున్నాడు." అసూయగా అన్నాడు రఘు.

ఇంతలో అటుగా మేఘన రావడంతో "ఒరేయ్ నీ ట్రైనింగ్ బ్యూటీ వస్తోంది." అంటూ తమ తమ సీట్లలో సర్దుకున్నారు.

"గుడ్మాణింగ్ పవన్ గారూ!" నేరుగా వచ్చి మేఘన నన్ను విష్ చేయడంతో తడబడుతూ విష్ చేశాను. నా తడబాటును చూసి వాసు నవ్వును ఆపుకుంటుంటే గుర్రుగా చూశాను.

"చెన్నైలోని మన హెడ్ ఆఫీస్‌లో మీకు నాకు ఓ వారం రోజులు ట్రైనింగ్ అన్న విషయం తెలుసుగదా! రేపు సాయంత్రం చార్మినార్‌కే మన ప్రయాణం. ఆ విషయం చెప్పేందుకే వచ్చాను. సాయంత్రం కలుస్తాను." అంటూ సుడిగాలిలా

వెళ్ళిపోయింది.

"గురూ సాయంత్రం సపరేట్‌గా కలుస్తోందట. ఆపరేషన్ శృంగార్ స్టార్ట్ అయింది. పాపం మేఘన మాట్లాడుతున్నంత సేపూ మన వాడెలా బిగుసుకు పోయాడో!" నవ్వుతూ అన్నాడు మూర్తి.

"ఈ వారం రోజుల్లో మేఘన పవన్‌గాడికి అన్నీ నేర్పిస్తుందిలే" వెకిలిగా నవ్వాడు వాసు.

మనసులో వారిద్దర్నీ తిట్టుకుంటూ పనిలో మునిగిపోయాను.

* * *

అరగంట ముందే రైల్వే స్టేషను కొచ్చాను. నా కళ్ళు పదేపదే ఎంట్రన్స్ వైపు చూస్తున్నాయి. నా మనస్సు మేఘన కోసం అంత ఉత్సాహంగా ఎదురు చూడటం నాకే ఆశ్చర్యంగా అన్పించసాగింది. నాలో జరుగుతున్న మార్పులు నాకు అర్థం కావడం లేదు.

ట్రెయినింగ్‌కు వెళ్ళి వచ్చేందుకు అయ్యే ఎ.సి. ఫస్ట్‌క్లాస్ చార్జ్, చెన్నైలోని అన్ని వసతి ఖర్చులు కంపనీయే భరిస్తోంది. ఆ వ్యవహారాలన్నీ చూసేది మేఘనే కాబట్టి సికింద్రాబాద్ రిజర్వేషన్ కౌంటర్లో పనిచేసే తన స్నేహితురాలికి ఫోన్ చేసి రిజర్వేషన్ చేయించి ఇద్దరి రిజర్వేషన్ టిక్కెట్లు నాకే ఇచ్చింది.

చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫామ్ మీదకు వస్తోందని అనౌన్స్‌మెంట్ విన్పించడంతో ఉలిక్కిపడి ఆలోచనలనుండి తేరుకున్నాను.

## డిమాండ్

సెక్సీ గర్ల్ సెలీనా జైట్లీ తొలిచిత్రం 'జానషీ' విడుదల కాకముందే తన రెమ్యూనరేషన్‌ను 75 లక్షలకు పెంచేసిందట. ఇలా చేస్తే సెలీనాతో సినిమాలు తియ్యడం కష్టం అని నిర్మాతలు వాపోతున్నారు. సినిమా రిలీజ్‌కు ముందుగానే ఆవేశపడి రేటు పెంచేస్తే తరువాత తగ్గించుకోవాల్సి వస్తుందేమో! (సెలీనా థింక్ ఎబౌట్ ఇట్!)



మేఘన ఇంకా రాలేదేంటి? నేను గాభరాపడుతూ చూస్తూండగానే రైలు వచ్చేసింది. క్షణ క్షణానికీ నాలో ఆందోళన పెరిగిపోసాగింది. ఆమె అసలు వస్తుందా? ఇద్దరికీ కలిపి రిజర్వేషన్ టిక్కెట్ నా దగ్గరే ఉంది. ఆమె క్యాన్సిల్ చేసుకునేందుకు కూడా వీలులేదు.

గార్డు విజిల్ వేశాడు. ట్రైన్ కదులుతుండగా ఎక్కాలా? వద్దా? అని ఆలోచిస్తుండగా పరుగెత్తుకుంటూ వస్తున్న మేఘన కన్పించింది.

"మేఘనా!" అంటూ చేయి ఊపుతూ గట్టిగా కేక వేశాను. నన్ను చూసింది. నేను రైలెక్కి పరుగెత్తుకుంటూ వచ్చిన ఆమె చేతిలోని బ్యాగును ఓ చేత్తో అందుకొని మరో చేత్తో ఆమె చేయి పట్టుకొని లోపలికి లాగాను.

విసురుగా వచ్చి మీద పడింది. పడిపోకుండా గట్టిగా పట్టుకున్నాను. ఆయాసంతో ఎగిరి పడుతున్న ఆమె గుండెలు నా హృదయాన్ని మృదువుగా తాకాయి. నాలోకి విద్యుత్ ప్రవహిస్తున్నట్లు అన్పించసాగింది. మైకం కమ్ముతున్నట్లుంది. ముందుగా తేరుకొన్న మేఘన సిగ్గుపడుతూ నా బాహువుల నుండి మెల్లగా విడిపోయింది.



## ప్రేమలో రీమాసేన్

రెండు చిత్రాలతోనే టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న రీమాసేన్ (ప్రస్తుతం తెలుగులో ఒక్క చిత్రం కూడా లేదు. చిత్రంగా ఉంది కదూ. అందం, అభినయంతోపాటు యువతరంలో మంచి క్రేజ్ ఉన్న ఈ భామా మణికి చిత్రాల్లేకపోవడం ఎవరికైనా ఆశ్చర్యంగానే ఉంటుంది. అయితే దీనికి అసలు కారణం నిర్మాతలకు అందుబాటులో లేక పోవడమే. పూర్తిగా బాలీవుడ్‌లోనే అవకాశాల కోసం ట్రై చేస్తూ బిజీగా ఉందట. అంతేకాదు రీమా జాన్ అబ్రహాంతో ప్రేమలోపడింది.

"సారీ పవన్ గారూ! మిమ్మల్ని కంగారు పెట్టినట్లున్నాను. ట్రాఫిక్ జామ్ అవడంతో లేట్ అయింది." అంటూ రెండు బెర్తుల మా కూపేలోకి దారి తీసింది. లగేజి సర్దుకొని బెర్తులపై రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాము.

ఉన్నట్లుండి పెద్దగా నవ్వింది. ఉలిక్కిపడి క్వొశ్చన్‌మార్క్ ఫేస్ పెట్టి మేఘన వైపు చూశాను.

"సారీ! ఇందాక ట్రైన్ కదులుతున్నపుడు ఆందోళనగా ఉన్న మీ అమాయక ముఖం గుర్తొచ్చి నవ్వాను. మరీ అంత అమాయకత్వం పనికిరాదండీ బాబూ! మీ స్నేహితులందరూ మీ మెతక, వైఖరిని చేతకాని తనంగా తీసుకుంటున్నారు. కుళ్ళు జోకులు వేసే మీ ఫ్రెండ్స్ అంటే నాకు ఒళ్ళు మంట. అందుకే ఈ ట్రెయినింగ్‌లో మీ పేరును నేను మేనేజరుకు రెకమెండ్ చేశాను." ఆరాధనగా చూస్తూ మాట్లాడసాగింది.

ఇలా ఏకాంతంగా నాతో ప్రయాణాన్ని కోరుకొని ఆ ఏర్పాట్లు కూడా ఆమే చూడటం నాకు వింత అనుభూతిని కల్గించసాగింది. అలాగే మేఘన మాటలు వింటూ ఉండిపోవాలన్పించింది.

రాత్రి పదిగంటలైంది. మేఘన ఆవులిస్తూ చేతులు పైకెత్తి వళ్ళు విరుచుకుంది. ఆ అజంతా శిల్ప ఆకృతి నా మతిని పోగొట్టింది. ఆమెలోని ఏవో క్రొత్త అందాలు తళుక్కున మెరిశాయి.

"నాకు నిద్రొస్తోంది. నేను పడుకుంటాను. గుడ్‌నైట్" అంటూ నాకు అభిముఖంగా ఉన్న బెర్త్‌పై కళ్ళు మూసుకు పడుకుంది.

నేను కూడా కళ్ళు మూసుకున్నానుగాని నిద్ర

రావడం లేదు. నాకు అతి చేరువలో ఓ అందాల పరువాల సుందరి నిద్రిస్తోందన్న భావన నన్ను నిద్ర పోనీయడం లేదు. ఆమె జడలోంచి గుబాళిస్తున్న మల్లెల పరిమళం మత్తెక్కిస్తుంటే మగతగా కళ్ళు మూసుకున్నాను. నాకు తెలియకుండానే నిద్రపట్టేసింది.

✳ ✳ ✳

ఓ రాత్రి కళ్లు తెరిచి చూస్తే రైలు గుంటూరు స్టేషనులో ఆగి ఉంది. అక్కడికి కొంత దూరంలో గూడ్సు రైలు పట్టాలు తప్పి కొన్ని పెట్టెలు ప్రక్క ట్రాక్‌పై పడ్డాయట. వాటిని తొలగిస్తేగాని రైలు కదలదని తెల్సింది.

మేఘన వేపు చూశాను. హాయిగా నిద్రిస్తూనే ఉంది. ఆ నిద్రలో మధురమైన స్వప్నాన్ని చూస్తుందేమో పెదవులు చిరునవ్వులు చిందిస్తూ అందమైన పుష్పంలా విచ్చుకున్నట్లున్నాయి. ఆ పుష్పం నుండి మకరందాన్ని గ్రోలాలనిపిస్తోంది. ఆ పసిడి వన్నెల చిన్నది నా కళ్ళకు వర్షించబోయే ప్రేమ మేఘంలా కన్పించసాగింది.

ఊహలలో ఊరిస్తున్న మేఘన సోయగాలను చూస్తుంటే నా పెదవులనుండి అసంకల్పితంగా "ఓహో మేఘమాలా!" అన్న పాట పయనించసాగింది.

నిద్రలో మేఘన ఒత్తిగిల్లడంతో టక్కున పాటను ఆపేశాను. కళ్ళు మూసుకొని ఆమెతో ఊహలలో సరస శృంగార సాగరంలో తేలియాడసాగాను.

✳ ✳ ✳

ఉదయం తొమ్మిది గంటలకు పట్టాలపై నుండి గూడ్సు పెట్టెలను తొలగించిన తరువాత గాని రైలు కదలలేదు.

గోదారి ప్రవాహంలా మాట్లాడే మేఘన సాన్నిహిత్యం ఆ సుదీర్ఘ ప్రయాణంలో నాకు బోరు కొట్టనీయలేదు. గూడ్సు రైలు పడిపోవడం వలన ప్రయాణ సమయం పెరిగి మా ఇద్దరి మధ్య స్నేహం కూడా పెరిగింది.

ఉదయం చేరాల్సింది సాయంత్రం ఐదు గంటలకు చెన్నై చేరుకున్నాము. అక్కడ మాకు మరో క్రొత్త ఇబ్బంది ఎదురైంది. స్టేషను బయటకు రాగానే జోరీగల్లా చుట్టుముట్టే ఆటో టాక్సీ డ్రైవర్లు ఒక్కరు కూడా కన్పించలేదు.

మత ఘర్షణలు జరగడంతో చెన్నైలో బంద్ జరుగుతోంది. ఆందోళన కారులు కన్పించిన వాహనాన్నల్లా ధ్వంసం చేస్తుండటంతో ఒక్క ఆటోగాని, టాక్సీగాని, సిటీ బస్సుగాని కన్పించలేదు.

మా హెడ్ ఆఫీస్ అక్కడ్నుంచి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడికి ఎలా చేరాలా అని ఆలోచిస్తూ ప్రక్కకు చూశాను. మేఘన కన్పించలేదు. కంగారుగా చుట్టూ చూశాను. కొంచెం దూరంలో ఓ పోలీస్ ఇన్‌స్పెక్టరుతో మేఘన మాట్లాడుతూ కన్పించింది.

"పవన్‌గారూ! మనం ఇక్కడ్నుంచి మన హెడ్ ఆఫీసుకు వెళ్ళడం కష్టమేకాదు ప్రమాదం కూడా! ఈ రాత్రికి దగ్గర్లోని ఏదైనా హోటల్‌లో ఉందాము. నేను ఆ ఎస్సైతో వారి పోలీస్ వ్యానులో వారు వెళ్ళేదారిలో ఏదైనా లాడ్జీవద్ద దింపమని రిక్వెస్ట్ చేశాను పదండి." అంటూ తన లగేజీ అందుకొని ముందుకు నడిచింది.

✳ ✳ ✳

పోలీస్ వ్యాన్ వెళుతూ ఉంది. పోలీసుల నడుమ మేమిద్దరం ఖైదీల్లా ప్రయాణిస్తున్నాము. పోలీసుల కళ్ళన్నీ మేఘన మీదే ఉన్నాయి. మేఘనను చూస్తూ తమిళంలో గుసగుసలాడు కోసాగారు. ఇన్‌స్పెక్టర్ అయితే మేఘనను తినేసేలా చూడసాగాడు. అతడి నోటి నుండి విస్కీ వాసన ఘుప్పుమంటోంది. మేఘన భయంతో దాదాపు నన్ను ఆతుక్కుపోయినట్లు కూర్చుంది.

మరో సందర్భంలోఅయితే ఆమె స్పర్శకే నా తనువు పురివిప్పి మయూరమై నాట్యమాడేది. నా మనస్సు కీడును శంకిస్తుంటే కసాయిని నమ్మిన గొర్రెల్లా ఆ వ్యాన్‌లో బిక్కు బిక్కుమంటూ గడపసాగాము.

పోలీస్ వ్యాన్ పోలీస్ స్టేషన్ ముందు ఆగింది. నా భయం నిజమైంది. మేఘన ముఖంలో ఆందోళన స్పష్టంగా కన్పించసాగింది. ఆందోళన కారుల నుండి రక్షించుకునేందుకు ఎవరినైతే రక్షకులుగా భావించామో వారే మా కంటికి రాక్షసుల్లా కన్పించసాగారు.

"ఇదేంటి సార్ ఇక్కడికి తీసుకు వచ్చారు?" మేకపోతు గాంభీర్యంతో ఎస్సైని అడిగాను.

జవాబుగా లాఠీతో అటువైపు చూపించాడు. అక్కడ ఓ పెద్ద బిల్డింగ్ కన్పించింది. దాని పైభాగంలో హోటల్ హెవెన్ ఇంటర్నేషనల్ అనే బంగారు రంగు అక్షరాలు కన్పించాయి. మెయిన్ గేటు షట్టరు కొంచెం తెరచి ఉన్నారు. అప్పటికి గాని నా మనస్సు కుదుటపడలేదు.

ఈ జంటకు మంచి రూమ్ ఇప్పించు అంటూ కానిస్టేబుల్‌ను మా వెంట పంపాడు. ఎస్సై మా ఇద్దర్నీ భార్యాభర్తల్లా భావిస్తూ కన్నుగీటి ఎంజాయ్ యువర్ సెల్ఫ్ అంటూ నా చేయి కలిపాడు. నేను సిగ్గు పడుతూ మేఘన వంక చూశాను. ఆమె ఎటో చూస్తూ ఉంది.

రూమ్‌లోకొచ్చి పడ్డాక టెంక్షన్‌లెస్‌గా ఫీల్ అయ్యాము. ఆ గది చాలా అందంగా, ఆహ్లాదకరమైన వాల్ పెయింటింగ్స్‌తో రెండు సింగిల్ కాట్‌లను మధ్య టెలిఫోన్ షెల్ఫ్ స్టాండ్‌లో కలిపి ఉంది.

ప్రయాణంలో బాగా అలసిపోయి చెమటతో చీకాకుగా ఉండటంతో వెంటనే అటాచ్డ్ బాత్ రూమ్‌లోకి దూరాను.

షవర్‌లో నుండి చల్లటి నీళ్ళు తలమీద పడుతుంటే హాయిగా అన్పించసాగింది. తనివితీరా స్నానం చేసి తెల్లటి లాల్చీ పైజామాలో బయటకు వచ్చాను.

మేఘన బాల్కనీలో కూర్చుని దూరంగా కన్పిస్తోన్న సముద్రం వైపే చూస్తోంది. నేను రావడంతోటే బట్టలు తీసుకొని బాత్ రూమ్‌లోకి వెళ్ళింది.





## కెరీర్

రాణీముఖర్జీ తనపై వచ్చిన రూమర్స్ కారణంగా కెరీర్ నాశనం అయిందని బాధపడు తోంది. తనకు, గోవిందాకు మధ్య ఉన్న స్నేహాన్ని గురించి చెడు ప్రచారం జరగడం వలన తన సినిమా కెరీర్‌లో అనుకున్నంత సక్సెస్‌ను పొందలేకపోయాననే కోపాన్ని వెళ్ళగక్కుతోంది. ఇవన్నీ పట్టించుకొని నేను కృంగిపోవడం లేదు. మంచి నటిగా నిరూపించుకునే ప్రయత్నం ఎప్పటికీ చేస్తూనే ఉంటాను అని చెబుతోంది.

లోనుండి నీళ్ళు పడుతున్న చప్పుడు గాజుల గలగలలు విన్పిస్తోంటే నాలో ప్రకంపనలు కల్గసాగాయి. లోపల ఆమె నగ్నంగా ఉందన్న భావన నాలో అలజడిని సృష్టిస్తుంటే కళ్ళు మూసుకొని ఆమె నగ్న సౌందర్యాన్ని ఊహించుకోసాగాను.

నేనా ఊహాలోకంలో విహరిస్తుండగానే రోజ్ కలర్ నైటీలో బయటకు వచ్చింది.

ఫ్యాను గాలికి ఒత్తైన పొడవాటి కురులను ఆరబెట్టుకుంటుంటే ఆ దృశ్యం నా కళ్ళకు ఎంతో మనోహరంగా అన్పించసాగింది.

క్రిందకు ఫోన్ చేసి రూమ్‌కే భోజనం తెప్పించాను. భోజనానంతరం మంచంపై పడుకొని మేఘన ఓ పుస్తకం చదవసాగింది.

"అదృష్టం ఒకే ఒకసారి తలుపు తడుతుందట. వెంటనే మనం తలుపు తీస్తామా లోపలికొస్తుంది. లేదా వెళ్ళి పోతుంది. అదే దురదృష్టం ఉంది చూశారూ మనం తలుపు తీసేవరకూ తలుపు కొడుతూనే ఉంటుందట." పుస్తకంలోని కొటేషన్‌ను పైకి చదివింది. ఆమె ఎందుకు పైకి చదివిందో ఏ ఉద్దేశ్యంతో అందో నాకు అర్థం కాలేదు. ఉన్నట్లుండి లైటు తీసేయనా? అంది.

ఏదో ఆలోచనలో ఉన్న నేను అయోమయంగా చూశాను. ట్యూబ్‌లైటు ఆఫ్ చేసి బెడ్ లైటు వేసింది.

నీలిరంగు కాంతిలో తెల్లటి బెడ్‌పై అలవోకగా పడుకున్న మేఘన నా కళ్ళకు రాజకుమారిలా కన్పించసాగింది. అనుకోకుండా నాకేసి చూపటంతో తడబడి చూపు మరల్చాను.

"నిద్ర రావడం లేదా? మనసుకు స్వేచ్ఛనిస్తే హాయిగా నిద్రపడుతుంది." అంటూ లేచింది. ఆమె మాటలు ఒక్కటీ పొంతన కుదరడం లేదు.

మంచం మీద నుండి లేచి టేబుల్‌పై ఉన్న గ్లాసులోని నీరు త్రాగి బెడ్‌వైపు వస్తూ అక్కడ ఒలికి ఉన్న నీటిపై కాలువేసి సర్రున జారుతూ పట్టు తప్పి నాపై ఒరిగిపోయింది. నిజంగానే జారిందో లేక కావాలనే పడిందో!

అప్రయత్నంగా నా చేతులు మేఘనను చుట్టేశాయి. నా పెదవులు ఆమె అధరామృతాన్ని జుర్రుకోసాగాయి. నా పట్టు బిగుస్తున్న కొద్దీ ఆమెలో ప్రతిఘటన ఎక్కువ కాసాగింది. నేను నా ఉడుం పట్టును సడలించలేదు. ఆమె అధరాలను వదలలేదు. ఆమె శరీరాన్నంతా తడిమేస్తూ పువ్వులా నలిపేయసాగాను.

ఒక్కసారి బలాన్నంతా కూడగట్టుకొని విదిలించి నన్ను మంచంపై నుండి క్రిందకు తోసేసింది. కళ్ళల్లో అగ్నిని కురిపిస్తూ నా వైపు రౌద్రంగా చూస్తున్న మేఘనను చూడగానే నాలో ఉద్రేకం చప్పున చల్లారి వణుకు మొదలైంది.

"ఛీ ఛీ నువ్వు కూడా అందర్లాంటి మగ మృగానివే. నీమీద నమ్మకంతో ఓ రాత్రి నీతో లాడ్జికి వచ్చినందుకు నీ గోముఖ వ్యాఘ్ర రూపాన్ని బయటపెట్టావు. అమాయకంగా ఉంటే కల్మషం లేని వాడివనుకున్నాను. నీలో ఇంత కల్మషం దాగి ఉందని గ్రహించలేకపోయాను." రుద్రకాళిలా ఊగిపోసాగింది.

"సారీ మేఘనా! నేనంటే నీకిష్టం లేదా?" బేలగా అడిగాను.

"ఇష్టమా! అంటే ఏమిటి? నీ మీద మోజుతో నేనంత మదమెక్కిన దానిలా కన్పిస్తున్నానా? చనువుగా ఉన్నంత మాత్రాన శీలం లేని దానిలా కన్పిస్తున్నానా? నేను భారతీయ కన్యని. నీకు అందుబాటులో ఉన్నట్లు కన్పించినా ఎండమావి లాంటి దాన్ని. తాళి కట్టిన భర్తకే, ప్రేమను పంచిన వ్యక్తికే నా హృదయాన్ని తనువును పరచి ఒయాసిస్సునౌతాను."

"ఎండమావిలో నీరు త్రాగాలనుకోవడం నాతో కోరిక తీర్చుకోవాలనుకోవడం నీ అవివేకం. జరిగిందేదో జరిగిపోయింది. అవకాశం నిన్ను రాక్షసుడిగా మార్చిందేమో. ఇకనైనా నా మీద నీ అభిప్రాయాన్ని మార్చుకో! నీ తప్పును నీవు గ్రహిస్తే నిన్నిప్పటికీ ఓ స్నేహితుడిలానే భావిస్తాను" అంటూ తన బెడ్‌పై అటు తిరిగి పడుకొని వెక్కసాగింది.

నా మనస్సంతా ఏదోలా ఐపోయింది. నేనెంత రాక్షసుడ్ని స్నేహం వైపుకి కామాన్ని విసిరానా? నా మీద నాకే అసహ్యం వేస్తుంటే నా హృదయంలో ఆకాశమంత ఎత్తు ఎదిగిన ఆమె ముందు నేనో అల్పుడిలా కన్పించసాగాను. నింగీ నేలా కలిసేనా? ❋

